## దేవదేవుని సన్నిధిలో ఎంపీ రవిచంద్ర



5

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శనివారం 11 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం

- ఉత్తర ద్వారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనం...
- తిలకించి తరించిన భక్తజనం.
- వైకుంఠ రాముడిగా భక్తులకు అనుగ్రహం
- రామనామ స్మరణలతో మారు మోగిన భద్రాద్రి







భద్రాచలం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. వేదపండితులు ముక్కోటి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్ లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. స్థానాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. అర్చకులు 108 ఒత్తులతో వెలిగించిన హారతినికి భక్తులు అందుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం తర్వాత ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్ని మిగతా 2లో..

## చిత్తారు హుస్సేన్‌కు కన్నీటి నివాళులు..

3





## మంత్రి పొంగులేటి సూచనతో ముగ్గుల పోటీలు

- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

3



### చిత్తారు హుస్సేన్ మృతి- మాజీ ఎంపీ నామ సంతాపం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ మధురానగర్ వాస్తవ్యులు అఖిల భారత యువ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి తండ్రి హుస్సేన్ మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ హుస్సేన్ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్ధించారు.

**పలువురు నాయకుల నివాళి :** డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, తాళ్లూరి జీవన్ కుమార్, కూరాకుల వలరాజు, మోరంపూడి ప్రసాద్ రావు, చిలకల వెంకట నరసయ్య, మొర్రిమేకల కోటయ్య, గొల్లపూడి హరిక్రిష్ణ, వాకదాని కోటేశ్వరరావు తో పాటు యువజన నాయకులు చీకటి రాంబాబు, తిరుపతిరావు, లగడపాటి నవీన్ తదితరులు హుస్సేన్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

# భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం

(మొదటిపేజీ తరువాయి..)

ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టార్ లో ఏర్పాట్లు పర్యవేక్షణ కు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లును ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవేక్షించారు. వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి సతీమణి మాధురి రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం, పినపాక, ఇల్లందు, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్ ఐటిడిఎ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ దంపతులు, ఎఎస్పీ విక్రాంత్ సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్. దేవస్థానం ఈ ఓ రమాదేవి తదితరులు హాజరయ్యారు. గరుడ వాహనరూపుడైన రామచంద్రుడు భక్తులకు శ్రీమహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చ కులు స్వామివారికి విశేష ఆరాధన, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వే చాలు, గరుడ ప్రబంధాలు, ఇతిహాసాలు, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతకాన్ని పఠించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతినిచ్చారు. భక్తరామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీని వాస్ మూలవరుల



కు స్నపనం నిర్వహించారు. ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు తరలివెళ్లారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందా కమ్మ వారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మ వారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ సాగింది. మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమంత్రోచ్చారణ మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలు ప్రారంభం.

**వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .**

అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విజయవంత కావడం పట్ల జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.

## ముక్కోటి వేడుకల్లో మంత్రి పొంగులేటి సతీమణి మాధురి





**భద్రాచలం టౌన్, కెరటం న్యూస్**

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో జరిగిన ముక్కోటి వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పాల్గొన్నారు. స్వామి వారి ఉత్తర ద్వార దర్శనాన్ని చూసి తరించారు. ముక్కోటి దేవతల ఆశీస్సులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీ లక్ష్మి రెడ్డి, రాష్ట్ర నాయకురాలు విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో వైభవంగా వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం

- **స్వామివార్లను దర్శించి పరవశించిన భక్తులు**

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**





దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం దేవస్థానం అనుబంధ పర్ణశాల సీతారామచంద్రస్వామివారి ఆలయంలో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం వైభవంగా జరిగింది. ముక్కోటి పండుగ సందర్భంగా అధ్యయన ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో సీతారామచంద్ర స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వగా ముక్కోటి ఉత్సవాలలో రెండు ముఖ్యమైన ఘట్టాలలో ఒకటి గురువారం సాయంత్రం పవిత్ర గోదావరి నదిలో తెప్పోత్సవం నిర్వహించగా, భక్తులు అత్యంత పవిత్రంగా భావించే వైకుంఠ ద్వార దర్శనం శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. ఆలయ అధికారులు పర్ణశాల ఆలయానికి ఉత్తర ద్వారం వద్ద ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి సీతారామచంద్ర స్వామి వార్ల విగ్రహాలను ఆసీపనింపజేసి శుక్రవారం తెల్లవారుజాము ఐదు గంటలకు భక్తులకు ఉత్తర ద్వార దర్శన%శీ% కల్పించారు. ఈ మహత్తర భాగ్యాన్ని చూసి మోక్షం పొందాలని ఎప్పుడా ఎప్పుడా అని ఎదురుచూస్తున్న భక్తులు తెల్లవారుజామునే అధిక సంఖ్యలో పర్ణశాల ఆలయానికి చేరుకున్నారు. సీతారామచంద్ర స్వామి వార్లను కనులారా తిలకించి మనసారా పులకించి జైశ్రీరామ్ అంటూ రామ నామాన్ని జపించారు. ఈ సందర్భంగా నరసింహ సార్లు ఉత్తర ద్వారా దర్శనం విశిష్టతను భక్తులకు వివరించారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం




సీతారామచంద్రస్వామివార్ల ను పర్ణశాల పురవీధుల్లో తిరు వీధి సేవగా ఆలయానికి తీసుకు వెళ్లారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఏర్పాటుచేసిన ప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ దంపతులు సీఐ అశోక్ ఏఈఓ భవాని రామకృష్ణ ఆల ఇన్చార్జి అనిల్ కుమార్ ఆర్ ఐ కె వెంకటేశ్వర్లు ఆలయ ప్రధాన అర్చకులు శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు, భార్గవాచార్యులు వేద పండితులు నరసింహ చార్యులు వెంకటాచార్యులు భరద్వాజ చార్యులు, అంశాల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు

# చిత్తారు హుస్సేన్‌కు కన్నీటి నివాళులు..

- కడసారి చూపుకు తరలివచ్చిన ప్రముఖులు..

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**



అఖిలభారత యువ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ తండ్రి చిత్తూరు హుస్సేన్ మృతికి శుక్రవారం పలువురు ప్రముఖులు కన్నీటి నివాళులు అర్పించారు. ఖమ్మంలోని మధురానగర్‌కు చెందిన చిత్తారు హుస్సేన్ మృతి వార్త తెలుసుకున్న ఖమ్మం మాజీ ఎంపీ, బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం వెలిబుచ్చారు. కాగా ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు చిత్తార్ హుస్సేన్ ను కడసారి చూసేందుకు భారీగా తరలివచ్చారు. వారి స్వగృహంలో హుస్సేన్ పార్థవ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో... పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం ఇన్ చార్జి, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, తాళ్లూరి జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాదరావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జడ్పిటిసి సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, పుచ్చకాయల కృష్ణ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు తోటకూరి శివయ్య, న్యాయవాది కన్నెబోయిన నాగేశ్వరరావు, మలీదు నాగేశ్వరరావు, సిపిఎం ఖమ్మం ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు, మాజీ ఎంపీపీ బండి సత్యం, వైజాగ్ డిప్యూటీ కలెక్టర్ జిక్కుల సీతారామరాజు, కార్పొరేటర్ కూరాకుల వలరాజు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, బి ఆర్ ఎస్ నాయకులు గొల్లపూడి హరికృష్ణ, మందపాటి వెంకటేశ్వరరావు, యాదవ మహాసభ యూత్ నాయకులు బండారు ప్రభాకర్ యాదవ్, రాచబంటి వంశీ యాదవ్, దుద్దుకూరి చందర్ రావు, తదితరులు పాల్గొన్నారు. చిత్తూరు హుస్సేన్ తనయులు చిత్తూరు సింహాద్రి యాదవ్, విశ్వనాథం.... వారి తండ్రి అంత్యక్రియలను నిర్వహించారు.





# రవి మరణం బాధాకరం...

- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా...





**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

మండలంలోని అరేంపుల గ్రామానికి చెందిన సీపీఎం కార్యకర్త పెరుమళ్ళపల్లి రవికుమార్(52) మరణం చాలా బాధాకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. రవి కుమార్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. రవికుమార్ మృతదేహంపై జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడారు. చురుకైన కార్యకర్తను కోల్పోవడం బాధాకరమన్నారు. రవి విద్యార్థి, యువజన సంఘాల్లో చురుకుగా పని చేశాడన్నారు. అనేకమంది యువతీ, యువకుల స్కాలర్షిప్ సమస్యల పరిష్కారం చేయటం, హాస్టల్స్ లో చేర్పించుట,ప్రైవేట్ కాలేజీలలో ఫీజులు తగ్గించటం ఇలా అనేక సమస్యలపై పని చేశాడని తెలిపారు. జర్నలిస్టుగా కూడా సేవలు అందిస్తూ అనారోగ్యంతో రవి మరణించడం బాధాకరమన్నారు. రవి తండ్రి ఇసాకయ్య అరేంపుల సర్పంచ్ గా, అన్న పెరుమళ్ళపల్లి మోహన్ రావు ఖమ్మం రూరల్ జడ్పీటీసీ గా పనిచేసిన చరిత్ర వారి కుటుంబానికి ఉందన్నారు. రవి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మృతునికి భార్య కళ్యాణి, ఇద్దరు కుమారులు ఉన్నారు. రవి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, జిల్లా నాయకులు బండి రమేష్, వై విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ,బుగ్గవీటి సరళ, భూక్య వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, ఉరడీ సుదర్శన్ రెడ్డి, నంద్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, మదుపల్లి గోపాలరావు, నందిపాటి మనోహర్, నందిగామ కృష్ణ, షేక్ జానిమియా తదితరులు ఉన్నారు.

# మంత్రి పొంగులేటి సూచనతో ముగ్గుల పోటీలు

- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

**నేలకొండపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి హాజరయ్యారు. ముగ్గులు పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలను తిలకించిన మంత్రి సతీమణి మాధురి పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుకు పోతున్నారన్నారు. సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యుల మధ్య ప్రతి ఒక్కరూ సంతోషం గా జరుపుకోవాలని ఆమె అన్నారు.





# కాంట్రాక్టర్ కోసమే కాలవ మట్టి తవ్వకాలు

- మధిర బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర మండలం సిరిపురం వంగవీడు మధ్యగల ఉపయోగంలో లేని సాగర్ పంట కాలవ లో కాంట్రాక్టర్ల కోసం అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టటంతో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు రైతుల ఆందోళన మేరకు అక్రమ తవ్వకాల వద్దకు వెళ్లి తవ్వకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ... ఉపయోగంలో లేని సాగర్ పంట కాలవను హైవే రోడ్ల నిర్మాణం కొరకు అక్రమ తవ్వకాలను మొదలుపెట్టి రెండు, మూడు అడుగులు లోతు గల కాలువను పది అడుగుల లోతు, వెడల్పు పెట్టి రైతుల పంట పొలాలు ధ్వంసం అయ్యే విధంగా అటు ఇటు కట్టగా ఉన్న కట్ట మట్టిని కూడా ఎత్తి తోలకాలు చేయడం జరుగుతుందని రైతులు అన్యాయం జరిగితే ఊరుకోమని అధికారులు తక్షణమే స్పందించి రైతులకు ఇబ్బంది కలగకుండా తవ్వకాలను నిలిపివేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, రైతు ప్రభుత్వం అని వట్టి మాటలు కాంగ్రెస్ ప్రభుత్వంలో, స్వయానా ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో ఇలా దళిత రైతులకు ఇలా అన్యాయం జరగడం బాధాకరమని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు,మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, పార్టీ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, కొత్తపల్లి నరసింహారావు,చిదిరాల రాంబాబు, నాగులవంచ రామారావు, వేల్పుల శ్రీనివాస్, రైతులు మోదుగు సంపత్, దర్శి నాగేశ్వరరావు, బొగ్గుల నర్సిరెడ్డి, ఓబుల ఆదినారాయణ రెడ్డి తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు హాజరయ్యారు.

# హైబ్రిడ్ మిర్చిలో ప్రభంజనం కార్తికేయ సీడ్స్ వారి కావ్య






**కామేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఈ ఏడాది అధిక వర్షాలను తట్టుకుని ప్రకృతి బీభత్సానికి ఎదురు నిలిచి... హైబ్రిడ్ రకం మిర్చి విత్తనాలలో కార్తికేయ సీడ్స్ వారి కావ్య.. అనే రకం హైబ్రిడ్ మిర్చి విత్తనాలు అందరి అంచనాలకు మించి అధిక దిగుబడులు ఇస్తుందని ఖమ్మంలోని తెలంగాణ సీడ్స్, పెస్టిసైడ్స్ అధినేత.. కార్తికేయ సీడ్స్ వారి కావ్య హైబ్రిడ్ మిర్చి విత్తనాల అదీకృత డీలర్... గూడెపు నాగరాజు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో నిర్వహించిన కార్తికేయ సీడ్స్ వారి కావ్య హైబ్రిడ్ రకం మిర్చి విత్తనాలు సాగు చేసిన వ్యవసాయ క్షేత్ర ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుండి రైతులు భారీగా తరలివచ్చారు. కావ్య సీడ్స్ సాగు చేసి ఉత్తమ దిగుబడులు సాధిస్తున్న బానోతు శంకర్, శాంతి దంపతులను సంస్థ ప్రతినిధులు, తెలంగాణ సీడ్స్ పెస్టిసైడ్స్ అధినేత నాగరాజు, పలువురు మాజీ సర్పంచులు ఘనంగా సత్కరించారు. బానోత్ శంకర్ శాంతి దంపతులు పండించిన కార్తికేయ సీడ్స్ వారి కావ్య హైబ్రిడ్ మిరప రైతు క్షేత్ర ప్రదర్శనలో బర్లగూడెం గ్రామ సర్పంచ్ మూడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బానోత్ శంకర్, ఉప సర్పంచ్ బాబు



నాయక్, వ్యాపార మిత్రులు, నర్సరీ మిత్రులు, రైతు సోదరులు సీతారాం, రామ, వీర, భద్రు, నందా, సంతు, రమేష్, చిన్న, లాల్ సింగ్, మంగీలాల్, లాలు, రవి, రమేష్, వెంకట్రాం, బాలు, శంకర్, కిషన్, ఉపేందర్, బిలియా, పాండు, రాజు,హరి తదితర రైతులు ఈ రైతు క్షేత్ర ప్రదర్శనలో పాల్గొన్నారు. తెలంగాణ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ అధినేత గూడెపు నాగరాజు సారధ్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శన క్షేత్రంలో ఎన్.హరిలాల్, బి. వీర, బి.పవన్, బి వినోద్, ఎం వినోద్, తదితరులు పాల్గొన్నారు.



# దేవదేవుని సన్నిధిలో ఎంపీ రవిచంద్ర







**తిరుపతి బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి తిరుపతిలో శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకు న్నారు. ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కమలాకర్ -రజిత ,వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి,శీలం సత్యనారాయణ-లక్ష్మీ,గంగుల సందీప్-డాక్టర్ గంగాభవాని,వద్దిరాజు నిఖిల్ చంద్ర-అనీల, వద్దిరాజు నాగరాజు-డాక్టర్ అర్చిత,రౌతు కనకయ్య - సుధారాణి,మరికల్ పోత సుధీర్ కుమార్-సమంత దంపతులు కలియుగ ఇష్ట దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే,ఊసా రఘు,కూసం శ్రీనివాసులు, నర్సింహారావు నాగసాయి రాజశేఖర్,గొల్లమూడి కిరణ్,వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్,వలసాల అస్మిత,గంగుల సనవ్,గంగుల సౌరవ్,వద్దిరాజు సహశ్రిక,వద్దిరాజు సమర్థ్ తదితరులు శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే కమలాకర్, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను వేద పండితులు కండువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్రజలు సుభిక్షంగా వర్థిల్లాల్లి: ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో,ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా వర్థిల్లాలి అని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితరులు శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు, వేడుకున్నారు.

# ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలని, కేరళ తరహాలో 14 రకాల నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలని, కోరుతూ జిల్లా వ్యాప్తంగా సంతకాలు సేకరించడం జరిగింది. సేకరించిన సంతకాలు ,డిమాండ్స్ వినతిపత్రం,శుక్రవారం ఖమ్మం జిల్లా ఇన్చార్జి డిఆర్ఓ రాజేశ్వరికి ఇచ్చారు. అనంతరం పత్రికలకు సమాచారం ఇస్తూ ఐద్వారాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రేషన్ షాపుల్లో సర్వే నిర్వహించామని రేషన్ షాపుల్లో ఇచ్చే బియ్యాన్ని పేదలు తినే పరిస్థితి లేదని వారు ఆవేదన వెలిబుచ్చారు. రేషన్ షాపుల్లో ప్రజలు తినే సన్నబియ్యం సరిపడా ఇవ్వాలని, కేరళ తరహాలో 14 రకాల నిత్యవసర వస్తువులను రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల వల్ల పేద, చిన్న, సన్న, కారు ప్రజలు ఆర్థికంగా లేక సరియైన ఆహార పదార్థములు తినక అనేకమంది మహిళలు, పేదలు, రక్తహీనతకు లోనై అనేక జబ్బుల బారిన పడి మరణిస్తున్నారని వీరి రక్షణకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని పెరుగుతున్న నిత్యవసర వస్తువుల రేట్లు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. కుటుంబంలోప్రతి మనిషికి 15 కిలోలు బియ్యం ఇవ్వాలని, రేషన్ షాపులు నెల అంతా ఇవ్వాలని, అర్హులందరకు వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ, జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎస్కే మేహ్రూణిస్సా బేగం, పీ సుమతి, కే అమరావతి, సంఘం జిల్లా నాయకురాలు భాగం అజిత, ఎన్ పావని, ఎస్ కే బిబీ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తారు సింహాద్రికి పితృవియోగం



- **అంత్యక్రియలలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అఖిలభారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ తండ్రిగారైన చిత్తారు హుస్సేన్ గారు అనారోగ్యంతో మరణించారు. వారి భౌతికకాయాన్ని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవఅధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పి%శీ% చి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కన్న తండ్రి లేని లోటు ఏ కుమారుడికైనా తీవ్ర దిగ్భ్రాంతికల విషయమని, లోటును ఎవరు పూడ్చలేరని కానీ కాల నిర్ణయానికి ఎవరు అతీతులు కాదని, ధైర్యంగా ఉండాలని సింహాద్రి యాదవ్, చిత్తారి విశ్వనాథను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న కనక బండి విజయలక్ష్మి పద్మ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, చేతుల నాగేశ్వరరావు యాదవ్, పగడాల నాగరాజు, బమ్మిడి శ్రీను పొదిలి సతీష్ వాగదాని పుల్లారావు, మొరి మేకల కోటయ్య సత్తి వెంకన్న మేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు, బండారు ప్రభాకర్, ఫంకు మురళి, బొల్లి సైదులు పల్లెబోయిన పుల్లారావు, తెల్లబోయిన రమణ పుచ్చకాయల వెంకటేశ్వర్లు పుచ్చకాయల కృష్ణ, పుచ్చకాయల వీరభద్రం, కొప్పుల నర్సింగరావు చింతలచెరువు కోటేశ్వరరావు, ఎర్రబోయిన చిన్న వెంకటయ్య వాగదాని రామాంజనేయులు, యాదవ సంఘం ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.